Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు
rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 124 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)
గురువారం, 20 - 11 - 2025
94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## పుట్టపర్తిలో ప్రధాని.. సత్యసాయి స్మారక నాణెం, స్టాంపుల విడుదల



**శ్రీ సత్యసాయి జిల్లా, (రాజధాని వార్తలు):** పుట్టపర్తిలోని ప్రశాంత నిలయంలో సత్యసాయి శత జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ప్రశాంత నిలయానికి చేరుకుని సాయి కుల్వంత్ హాల్‌లో సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు సచిన్ టెండూల్కర్, ఐశ్వర్యారాయ్ బచ్చన్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో ప్రధాని మోదీ సత్య సాయిబాబా జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ఆవిష్కరించారు. అనంతరం సభికులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. అంతకు ముందు ఈ కార్యక్ర మంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు సత్య సాయితో తమ అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. మానవ సేవే మాధవ సేవ అని సత్యసాయి విశ్వసించారని, ఎన్నో సంక్షేమ కార్యక్ర మాలు చేపట్టారని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ఈ కార్యక్రమం తర్వాత ప్రధాని మోదీ తమిళనాడులోని కోయంబ త్తూరుకు వెళతారు. అక్కడ ఆయన దక్షిణ భారత సహజ వ్యవసాయ శిఖరాగ్ర సమావేశం-2025ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,000 కోట్లకు పైగా విలువైన పీఎం-కిసాన్ 21వ విడతను ప్రధానమంత్రి విడుదల చేస్తారు. అనంతరం ఆ కార్యక్ర మంలో ప్రధాని ప్రసంగిస్తారు.

## వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం జరిపారు : చంద్రబాబు



**కడప, (రాజధాని వార్తలు):** వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వసం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తాము తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు చక్కదిద్దు తున్నామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని చంద్రబాబు చెప్పారు. కడప జిల్లాలో నిర్వహిస్తోన్న అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. తాను కూడా రైతు బిడ్డనే అని చెప్పిన చంద్రబాబు, తనకు రైతుల సమస్యలు బాగా తెలుసని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. కడప జిల్లా పెండ్లి మర్రిలో ఈ సాయంత్రం నిర్వహించిన రచ్చబండలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు పలు అంశాలు వెల్లడించారు.

## 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లే లక్ష్యం : మంత్రి నాదెండ్ల



**కృష్ణా జిల్లా, (రాజధాని వార్తలు):** జిల్లాలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మచిలీ పట్నంలో ధాన్యం సేకరణను నాదెండ్ల పరిశీలించారు. సుల్తానగరం లోని సీతారామాంజనేయ రైస్ మిల్లును సందర్శించారు. ధాన్యం మిల్లింగ్, లోడింగ్‌ను పరిశీలించి అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నా మని తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 4 వేల రైతు సహాయ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 వేల మంది సిబ్బంది ధాన్యం కొనుగోళ్లలో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 30 వేల ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్‌ను వినియోగిస్తున్నామని.. 6.50 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామన్నారు. కృష్ణా జిల్లాలో ఇప్పటి వరకు 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల్లో నమ్మకం కలిగే విధంగా 4 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామన్నారు. దీనివల్ల రైతులను దళారీ వ్యవస్థను కాపాడగలుగుతున్నామని వెల్లడించారు. అకాల వర్షాల బారి నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. రైతు ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## విశ్వవిద్యాలయంలో ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహణ







**అమరావతి, (రాజధాని వార్తలు):** విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నవంబర్ 19వ తేదీన జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విఐటి-ఏపి విశ్వవిద్యాలయ పరిశోధన డీన్ డా.రవీంద్ర ధూలి హాజరయ్యారు. అయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలు చదివే అలవాటును పెంపొందించుకోవడం, పఠన అలవాట్లను మెరుగుపరుచుకోవటం యొక్క ప్రాముఖ్యతను తెలియచేసారు. విఐటి విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డా॥ జి. విశ్వనాథన్ ప్రారంభించిన స్టార్స్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను తెలియచేసారు. విఐటి-ఏపి విశ్వవిద్యాలయ లైబ్రేరియన్ డా.సిహెచ్.వీరాంజనేయులు మాట్లాడుతూ గ్రంథాలయ వనరులు మరియు సేవల ప్రాముఖ్యతను మరియు విద్యార్థుల విద్యా మరియు వృత్తిపరమైన అభివృద్ధికి గ్రంథాలయ వినియోగాన్ని తెలియచేసారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో గ్రంథాలయాల పాత్రను గురించి వివరించారు. విద్యార్థులు తమ విశ్రాంతి సమయాన్ని గ్రంథాలయంలో గడపాలని మరియు ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులో ఉన్న విస్తారమైన వనరులను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా ఈ నెల 15 మరియు 18 తేదీలలో డా. వీరాంజనేయులు ఆధ్వర్యంలో ఇనవోలులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "పిల్లలలో పఠన అలవాట్లపై మొబైల్ ఫోన్ల ప్రభావం" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు మరియు పాఠశాల పిల్లలు మరియు విశ్వవిద్యాలయ విద్యార్థులు మరియు పరిశోధనా విద్యార్థులకు వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ముగింపు వేడుకల సందర్భంగా వ్యాస రచన, వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

## అది నాకు గోల్డెన్ మూమెంట్ : సచిన్

**శ్రీ సత్యసాయి జిల్లా, (రాజధాని వార్తలు):** పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ హాజరై మాట్లాడారు. సత్యసాయి బాబాతో తనకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సత్యసాయి తనకి ఓ పుస్తకం పంపారని.. అదే జీవితంలో గోల్డెన్ మూమెంట్ అని చెప్పుకొచ్చారు. 'ప్రజలను జడ్జ్ చేయొద్దు.. వారిని అర్థం చేసుకోవాలి అని సత్యాసాయి నాకు చెప్పారు. దీనివల్ల చాలా సమస్యలు మన దరికి రావని సూచించారు. 2011 ప్రపంచ కప్‌లో నేను ఆడుతున్నప్పుడు నా మది నిండా ఎన్నో భావోద్వేగాలు ఉండేవి. ఎందుకంటే అదే నా చివరి వరల్డ్ కప్. అప్పుడు నేను బెంగళూరులో ఉన్నా. ఆ సమయంలో బాబా పంపిన ఓ పుస్తకం నా దగ్గరికి వచ్చింది. ఆ వెంటనే నా ముఖంలో తెలియని ఆనందం. నా జీవితంలో అదే నాకు గోల్డెన్ మూమెంట్ అనిపించింది' అని సచిన్ ఆ రోజులను గుర్తు చేసుకున్నారు.

**అదే నాకు ధైర్యాన్నిచ్చింది..**

'బాబా పంపిన పుస్తకం నాకు ధైర్యాన్ని ఇచ్చింది. ప్రాక్టీస్ నుంచి మ్యాచ్‌లు ఆడే వరకు.. ఆ పుస్తకమే నా తోడుంది. ఆ తర్వాత ఏమైందో అందరికీ తెలిసిందే. ముంబైలో శ్రీలంకపై ఘన విజయం సాధించాం. సుదీర్ఘ నిరీక్షణకు తెరదింపుతూ ప్రపంచ కప్‌ను సగర్వంగా ముద్దాడాం. దేశమంతా ఆనందంలో మునిగిపోయింది. నా ఇన్నేళ్ల క్రికెట్ కెరీర్‌లో అదే గొప్పగా అనిపించింది. దీనికి కారణం బాబా ఆశీస్సులు, గురువుల దీవెనలే. భగవాన్ సత్యసాయి బాబా అనుగ్రహమే దీనికి ముఖ్య కారణం' అని సచిన్ వెల్లడించారు.

## ఎన్డీయే లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ ఎన్నిక... సీఎంగా గురువారం ప్రమాణ స్వీకారం



**పాట్నా:** జేడీయూ సుప్రీం నితీశ్ కుమార్ ఎన్డీయే నేతగా బుధవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన బిహార్ ముఖ్య మంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారానికి మార్గం సుగమమైంది. పాట్నాలోని గాంధీ మైదానంలో గురువారం మధ్యాహ్నం 11.30 గంటలకు నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు.

**ఏకగ్రీవంగా ఎన్నిక**

ఎన్డీయేకు చెందిన 202 మంది ఎమ్మెల్యేలు మధ్యాహ్నం 3.30 గంటలకు పాట్నాలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నితీశ్‌ను ఎన్డీయే నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దిలీప్ జైశ్వాల్, సామ్రాట్ చౌదరి, చిరాగ్ పాశ్వాన్, కేశవ్ ప్రసాద్ మౌర్య, విజయ్ కుమార్ సిన్హా, రాజు తివారి తదితరులు హాజరయ్యారు. నితీశ్ కుమార్ పేరును సామ్రాట్ చౌదరి ప్రతిపాదించగా, ఎమ్మెల్యేలంతా బలపరిచారు.

**గవర్నర్‌తో సమావేశం**

ఎన్డీయే నేతగా నితీశ్ కుమార్ ఎన్నిక కావడంతో ఆయన గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌ను ఈసాయంత్రం కలుసుకోనున్నారు. ఎన్డీయే భాగస్వామ్య పార్టీల మద్దతు లేఖను గవర్నర్‌కు సమర్పిస్తారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరుతారు.


**బీజేపీకే డిప్యూటీ సీఎం పదవులు**


కాగా, కొత్త మంత్రివర్గంలో బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా తిరిగి ఉప ముఖ్యమంత్రులుగా కొనసాగనున్నారు. ఈ మేరకు బీజేపీ ఎల్పీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల వెలు వడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే 243 స్థానాల్లో 202 స్థానాలు గెలుచుకుని అఖండ విజయం సొంతం చేసుకుంది. ఎన్డీయే ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీ 89 సీట్లు గెలుచుకుని బిహార్‌లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. ఆ తర్వాత స్థానంలో 85 సీట్లతో ఆర్జేడీ నిలిచింది. ఎన్డీయే కూటమిలోని ఎల్‌జేపీఆర్‌వీ 19 సీట్లు, హెచ్‌ఏఎం 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి.














**శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, సచిన్, ఐశ్వర్యరాయ్, కేంద్ర మంత్రులు**

# ప్రైవేటు ఆలయాలను ప్రభుత్వంలో విలీనం చేయాలి : అలవాల రాజా మాదిగ



**దుమ్ముగూడెం, (రాజధాని వార్తలు):** కార్తీక మాసం సందర్భంగా నర్సా పురం గ్రామంలోని చిన్న అరుణాచలం గుడికి వచ్చిన మహిళా భక్తులకు అగ్ని ప్రమాదం జరిగి గాయాలు కావడం బాధాకరం అని ఈ మధ్యకాలంలో చాలామంది భక్తుల నుంచి భారీగా విరాళాలు సేకరించి ప్రైవేటు ఆలయాలను నడుపుతూ నిబం ధనలు పాటించడం లేదని సామాజిక ఉద్యమ నేత అలవాల రాజా మాదిగ అన్నారు. దేవుడిపై ఉన్న భక్తితో ఆలయాలకు భక్తుల వెళుతుంటే ప్రైవేటు ఆలయాల వారు భక్తుల నుండి దోపిడీ చేస్తున్నారని, ప్రైవేట్ ఆలయాలకు భక్తులు అధికంగా రావాలని రకరకాల ప్రయత్నాలు చేస్తూ రాబట్టుకుంటున్నారని అన్నారు. ప్రైవేటు ఆలయాల వారు కోట్లను గడిస్తున్నారని, దేవాదాయ శాఖ ప్రైవేటు ఆలయాలన్నిటిని దేవాదాయ శాఖ ఆధీనంలోనికి తీసుకోవాలని, తద్వారా ప్రభుత్వం అన్ని నిబం ధనలు పాటించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తుందని అన్నారు. దుమ్ముగూడెం మండలం లోని నర్సాపురం గుడిలో జరిగిన ప్రమాదం బాధాకరం అని, మరే భక్తునికి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.

# కాకినాడలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్‌కు రాజకీయ పార్టీల సహకరించాలి : ఇంచార్జ్ కమిషనర్ సుధాకర్


**కాకినాడ, (రాజధాని వార్తలు):** కాకినాడ నగరంలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ జాబితా కార్యక్రమాలను సజావుగా నిర్వహించడానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల పూర్తి సహకారం అవసరమని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ మరియు నగర ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేటీ సుధాకర్ అన్నారు. మంగళవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన అర్బన్ తహసిల్దార్ జితేంద్ర తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఓటర్ జాబితా సవరణ, ఫారమ్-6, 7, 8 పరిష్కారం, కొత్త ఓటర్ల నమోదు, పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలపై వివరాలు అందించారు. రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి అవసరమైన వివరాలను త్వరితగతిన సమర్పించాలని కోరారు. ఈ సమావేశంలో కాకినాడ అర్బన్ తహసీల్దార్ జితేంద్ర, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్,





డిప్యూటీ తహసీల్దార్ వివిఎస్ కృష్ణకుమారి, ఇంచార్జ్ ఏఎస్డబ్ల్యూఓ కే. రాధ, డిసిపి కె.వి. కృష్ణారావు, ఏసీపీ ఎ. శ్రీధర్ మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తుమ్మల రమేష్ (టిడిపి), రావూరి వెంకటేశ్వరరావు (వైస్ఆర్‌సిపి), ఈవీవీ సత్యన్నారాయణ (జనసేన), సబ్బారపు అప్పారావు (బిఎస్పి), పి.శ్రీనివాసు (ఐఎన్సీ), తోకల వరదరాజు నంబి (ఆప్) పాల్గొన్నారు.

# గాంధీనగర్ గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు








**కాకినాడ, (రాజధాని వార్తలు):** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ది. 17.11.2025 సోమవారం నాడు పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించడం జరిగింది. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కాకినాడ గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలు జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగాలలో నిర్వహించడం జరిగింది. జూనియర్స్ విభాగానికి అమ్మ ప్రేమ సీనియర్స్ విభాగానికి ప్లాస్టిక్ నిషేధం అంశములుగా ఇవ్వడం జరిగింది. గ్రంథాలయ వారోత్సవముల సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు ది. 20.11.2025 గురువారం నాడు బహుమతి ప్రధానం చేయడం జరుగునని లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ ఉపాధ్యాయులు టి.జయరాం, గ్రంథాలయ పాఠకులు, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శివయ్య రథోత్సవంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం

## - నారాయణ విద్యాసంస్థల అధినేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శివమాల ధరించి, ఇరుముడి కట్టి, వేలాదిగా భక్తులు తరలివచ్చిన వేళ స్వయంభువుగా వెలసియున్న మూలపేట శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్తీక మాసం సందర్భంగా ఈ నగరోత్సవంలో తాను తొలిసారిగా పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం రంగనాయకులపేట శ్రీ రంగనాథ స్వామి ఆలయం నుండి బయలుదేరిన రథోత్సవంలో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొని స్వయంగా ఆ భోళా శంకరుని రథాన్ని ముందుకు నడిపించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. గత 13 ఏళ్లుగా ఆల్తూరు గిరీష్ రెడ్డి ఆధ్వర్యంలో మూలపేట మూలస్థానేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయన్నారు. తొలిసారిగా తాను ఈ రథోత్సవంలో పాల్గొనడం జరిగిందని, వేలాది మంది భక్తులు మాలలు ధరించి స్వామివారి కృపకు పాత్రులవుతున్నారనీ, ఆ



పరమశివుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ రథోత్సవంలో టిడిపి నేతలు ఆనం రంగ మయూర్ రెడ్డి, లెక్కల వెంకారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

# ఉక్కు ఉద్యోగులపై సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ బింగి హరి కిరణ్ రెడ్డి



**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ ఉక్కు కర్మాగారంలో పనిచేసే ఉద్యోగులు దండగ అని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై వైసీపీ విశాఖ జిల్లా అధికార ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బింగి హరికిరణ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ముందు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని చంద్రబాబు చెప్పిన మాటలు గుర్తుచేశారు. ఇప్పుడు అధికారంలోకి రావడంతో ఉద్యోగులు, కార్మికులపై అతను చేసిన వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. పనిచేయని వారికి జీతాలు ఎందుకు ఇవ్వాలి అన్న వ్యాఖ్యలు, ఉక్కు కర్మాగారానికి సంబంధించిన ఉద్యమాన్ని చిన్న బుచ్చే విధంగా ఉన్నాయి అని అంతేకాక, చంద్రబాబు అమరావతికి లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తే కూడా పూర్తి కాలేని రాజధానిని తెల్ల ఏనుగగా మిడిసి పడతారని హరి కిరణ్ రెడ్డి వ్యాఖ్యానించారు. విశాఖ ఉక్కు భూములపై కుట్ర జరుగుతోందని, కేంద్రం ఇచ్చిన 12,000 కోట్ల రూపాయల ప్యాకేజీ ఎంత విధంగా వినియోగించారో చంద్రబాబు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందని ప్రశ్నించారు. గత ఆర్థిక సంవత్సరంలో విశాఖ ఉక్కు ఉత్పాదన ప్రతి ఉద్యోగికి సగటున 785 టన్నులు ఉంటే, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఉత్పత్తి సగటు కేవలం 629 టన్నులే అని సొంత గనులు లేకుండా విశాఖ ఉక్కు కర్మాగారం నష్టంలో పడుతుందంటూ చేసిన వ్యాఖ్యలు చేయడం వారి చేతకానితనానికి నిదర్శనంగా భావించాలన్నారు. ప్రైవేట్ స్టీల్ ప్లాంట్లకు గనులు కేటాయించడంలో చూపిన ఆసక్తి విశాఖ ఉక్కు కర్మాగారం సంరక్షణను ప్రభావితం చేస్తుందని తక్షణమే అతని వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బింగి హరి కిరణ్ రెడ్డి డిమాండ్ చేశారు.


# "అందరివాడు మన ధనియాలు" : భద్రాచలం తహసిల్దార్


**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం కార్యాలయంలో అనధి కాలంలోనే అనేక చేర్పులు మార్పులు చేసి తాసిల్దార్ కార్యాలయంకి వచ్చే దరఖాస్తుదారునితో స్వయంగా తానే మాట్లాడి వాళ్ళ సమస్యను దగ్గరుండి పరిష్కరించే తీరే సపరేట్ అంటున్నారు భద్రాచలం పట్టణ ప్రముఖులు భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వరరావు తన భద్రాచలంలో ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన దగ్గరీ నుండి కార్యాలయంలో పనిమీద అలసత్వం వహిస్తున్న వారిని హెచ్చరిస్తూ దరఖాస్తుదారునితో సఖ్యతగా ఉంటూ తనదైన శైలిలో ఒక మార్క్ వేసుకున్నారు భద్రాచలం దర్శనానికి అనేక మంది ప్రముఖులు దేవుని దర్శనానికి వచ్చి వెళుతుంటారు వారికి ప్రోటోకాల్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు కార్యాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు దరఖాస్తుదారులకు అందుబాటులో ఉండడమే కాకుండ స్వయంగా ఆయనే దరఖాస్తుదారులతో వారి సమస్య ఏంటో తెలుసుకొని పరిష్కరించే తీరు ఆయన నియమ నిబద్ధతకు నిదర్శనం ఏదిఏమైనా ధనియాల రూటే సపరేటు...అటువంటి సేవాభావం కలిగిన వ్యక్తి భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలో



పనిచేయడం ప్రజలకు సమస్యను పూర్తిగా విని ఎల్లవేళలా అందుబాటులో ఉండటం, సమస్య మీద ఎవరైనా వస్తే వారి సమస్యను పూర్తిగా విని ఒక స్నేహితుడులాగా మాట్లాడుతూ వారి సమస్యను పరిష్కరిస్తారు.

# "రాస్" ఆధ్వర్యంలో వైభవోపేతంగా కార్తీక దీపోత్సవం





**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** రాష్ట్రీయ సేవాసమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.వెంకటరత్నం ఆదేశానుసారం పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజు సూచన- సలహాల మేరకు పెద్ద కన్నలి గ్రామ శివాలయంనందు, రాస్ మహిళా పొదుపు సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కార్తీక మహోత్సవ దీపోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. కార్తీక మాస చివరి సోమవారాన్ని పురస్కరించుకొని, 17వ తేదీ సాయంకాలం రాస్ మహిళా పొదుపు సంఘాల సభ్యుల నడుమ, పురోహితులు మనోహర్ శర్మ వారి బృందం చే ప్రత్యేక పూజా మంత్రాలతో, అత్యంత భక్తి పారవశ్యంతో ఉపవాసం తోటి అందరూ పిండి దీపాలను ఆలయంలో వెలిగించి తమ భక్తిని, ముక్తిని, శివనామ స్మరణలతో చాటుకోవడం, గ్రామస్తుల ద్వారా వేసిన కోలాటాలు భక్తులను చాలా ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ పూజా అనంతరం అన్ని రకాల ప్రసాదాలను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమము నందు గ్రామ పెద్దలు, గ్రామస్తులు మరియు రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కరుణాకర్ నాయుడు ఫీల్డ్ అధికారులు వినోద్ ముఖేష్ సుబ్బారావు నాగలక్ష్మి తదితర రాస్ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రతి పల్లెలను పరిశుభ్రంగా ఉంచుదాం : ఎంపీపీ వజ్రమ్మ




**మనుబోలు, (రాజధాని వార్తలు):** పల్లెలను పరిశుభ్రంగా ఉంచుదామని ఎంపీపీ వజ్రమ్మ పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం థీమ్5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పై శిక్షణ ఇచ్చారు. గాంధీజీ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఈ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఎంపీడీవో జలజాక్షి మాట్లాడుతూ ఇందులో భాగంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, పచ్చదనం, పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పునరుత్పాదక ఇంధన వనరుల వాడకం వంటివాటిని ప్రోత్సహిస్తారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఒక గ్రామాన్ని మాదిరిగా అభివృద్ధి చేసి, ఇతర గ్రామాల్లోనూ అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అబ్జర్వర్ ప్రసాద్ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంఆర్‌సి రామకృష్ణ పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను సకాలంలో సాధించాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి




**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుం దర్ రెడ్డి మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అభివృద్ధికి సంబం ధించిన కీలక అంశాలైన భూసేకరణ, ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, రైల్వే లైన్లు, ఎంఎస్ఎంఇ పార్కులు పరిశ్రమల అభివృద్ధిపై కలెక్టర్ సమీక్షిస్తూ సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణ, అలినేషన్, కొనసాగుతున్న ప్రధాన ప్రాజెక్టులు, ఎన్‌హెచ్–130 సిడి, రైల్వే లైన్ల పనులు, ఎంఎస్ఎంఈ పార్కులు, ఏపీఐఐసీ పరిశ్రమల విస్తరణ వంటి విభాగాల పురోగతిని అడిగి తెలుసు కున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా పనులకు స్పష్టమైన లక్ష్యాలు ఉండాలని, వాటిని నిర్దేశించిన గడువులలో పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణ కేసులపై అధికా రులు పూర్తిస్థాయి డేటాను సిద్ధం చేయాలని, ప్రజాభ్యంతరాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎన్‌హెచ్–130 సిడి, రోడ్డు ప్రాజెక్టులు పనులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జరగా లని ఆలస్యానికి కారణాలు గుర్తించి పరిష్కరించాలని ఆదేశిం చారు. రైల్వే మూడవ, నాలుగవ లైన్లలో భూసేకరణ వేగవంతం చేయాలన్నారు.

ఎంఎస్ఎంఈ పార్కులు & ఏపీఐఐసీ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి కోసం కేటాయించిన స్థలాల పురోగతిని పరిశీలించి, పెట్టుబడిదారులతో సమన్వయం పెంచి కొత్త యూనిట్లు త్వరగా స్థాపించేందుకు అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెసి సేధు మాధవన్, ఆర్డిఒలు డి. కీర్తి, రామ్మోహన్ రావు, ప్రమీల గాంధీ, భూసేకరణ అధికారులు, ఏపీఐఐసీ, పరిశ్రమల శాఖల ప్రతినిధులు పలువురు తాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి అంబలం పూజలో సిరమ్మ




**భీమిలి, (రాజధాని వార్తలు):** భీమిలి నియోజకవర్గంలోని 6 వార్డు ప్రతినిధి పోతిన ప్రసాద్ (గురు స్వామి)ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలం పూజ ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పిమ్మట అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ గురు స్వామి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శ సోలార్ గ్రామంగా బొద్దాం ఆమోదం

## - కోటి రూపాయల వ్యయంతో నెడ్కాప్ ద్వారా అభివృద్ధి
## - జిల్లా స్థాయి కమిటీలో కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో సోలార్ యూనిట్లు స్థాపన లక్ష్యాలు సకాలంలో సాధించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి సూర్యాఘర్ పథకం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ స్థాపన చేసిన తదుపరి మనం సాధారణ విద్యుత్‌తో సమాంతరంగా సోలార్ విద్యుత్ వినియోగించుట వలన సోలార్ ద్వారా పొందిన విద్యుత్‌తో తిరిగి ఆదాయం పొందవచ్చని అన్నారు. గ్రామస్థాయి లో సోలార్ విద్యుత్ వినియోగం పెరిగేందుకు జిల్లాలో 5 వేల మంది జనాభా ఉన్న 6 గ్రామాలను ప్రయోగాత్మకంగా తీసుకుని వాటిలో ప్రజా ప్రయోజనార్థం ఎక్కువ సోలార్ పానన్లు అమర్చిన బొద్దాం గ్రామాన్ని ఆదర్శ సోలార్ గ్రామంగా కమిటీ గుర్తించిందని అన్నారు. నెడ్కాప్ ద్వారా సమగ్ర నివేదిక అందినతదుపరి కోటి రూపాయల వ్యయంతో ఉచితంగా సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మండలానికి 10 గ్రామాలను ఎంపిక చేసుకుని విద్యుత్ శాఖ, పంచాయతీ శాఖ సోలార్ విద్యుత్ వినియోగం అందువలన కలిగే ప్రయోజనం ప్రజలకు చేరవేసేందుకు ఇంటింటికీ వెళ్లి వివరించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3307 సోలార్ యూనిట్లు అమర్చడం జరిగిందని అదేవిధంగా మొదటి విడతగా 19814 ఎస్‌సి/ ఎస్ టి గృహాల పై విద్యుత్ శాఖ అమర్చిన సోలార్ పానళ్లకు అడుగుకు రూపాయి చొప్పున రెండువందల అడుగుల పానళ్లకు నెలకు రెండువందల రూపాయలు అద్దె రూపంలో చెల్లిస్తారని సూపరిం టెండెంట్ ఇంజనీర్ లక్ష్మణ రావు కమిటీకు వివరించారు. బ్యాంకర్లు నిర్ణీత సమయంలో లబ్ధిదారులకు రుణాలు అందిం చాలని కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, డి పి ఓ మల్లికార్జున రావు,బాంక్ అధికారులు, హౌసింగ్ అధికారులు, సోలార్ విద్యుత్ వెండర్స్, ఏ.డి లు, ఏ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు తప్పవు : జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్



**గజపతినగరం/ బొండపల్లి, (రాజధాని వార్తలు):** బొండపల్లి పోలీసు స్టేషను పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపు తున్న గంట్యాడ మండలం కొర్లాం గ్రామానికి చెందిన బి. హేమంత్, విజయనగరం పట్టణానికి చెందిన అడపాక సాయి లకు గజపతినగరం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజ్ కుమార్ ఏడు రోజుల జైలు శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ మంగళవారం విలేకరులకు తెలియజేశారు. ఎస్సై యు.మహేష్ అందించిన వివరాల ప్రకారం ఆయన ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది నవంబరు 18న గొట్లాం బైపాస్ రోడ్డులో వాహన తనిఖీలు చేపట్టగా కొర్లాం గ్రామం, గంట్యాడ మండలంకు చెందిన బి.హేమంత్, విజయనగరం పట్టణంకు చెందిన అడపాక సాయిలు మద్యం సేవించి మోటారు సైకిళ్లు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారని తెలియజేశారు. పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేయగా, ఆ ఇద్దరు వాహన దారులు మద్యం సేవించి ఉన్నట్లుగా నిర్ధారణ కావడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్.ఐ యు.మహేష్ తెలియ జేశారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తులను బొండపల్లి పోలీసులు నవంబరు 18న అడిషినల్ జ్యుడిషియల్ ఫష్టు క్లాస్ మెజిస్ట్రేట్, గజపతినగరం ఎదుట హాజరు పరిచారని ఎస్.ఐ యు.మహేష్ చెప్పారు. మద్యం సేవించి వాహనం నడుపు తున్న వ్యక్తులకు అడిషినల్ జ్యుడిషియల్ ఫష్టు క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్‌కుమార్ 7 రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలకు, ఎదుటి వ్యక్తుల మరణాలకు కారణమవుతున్నందున ఈ తరహా నేరాన్ని తీవ్రంగా పరిగణించి, నిందితులకు జైలుశిక్ష విధించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే వారికి కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామో దర్ హెచ్చరించారు. వాహన తనిఖీలలో ఎస్.ఐ యు.మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో భాగంగా బోర్ వెల్‌ను ప్రారంభించిన గంటా నూకరాజు



**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన, అభివృద్ధిలో భీమిలి జోన్ 3వ డివిజన్ ముందు వరసలో ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రోద్బలంతో 3వ డివిజన్ అప్పికొండ వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్ వెల్‌ను గంటా నూకరాజు చేతులమీదుగా ప్రారంభించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రెండవ సారి భీమిలి నుండి గెలిచిన తర్వాత స్థానిక ప్రజలకు అబద్రతా భావం పోయిందని అన్నారు. అదేవిదంగా భీమిలి జోన్ 3వ వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్ర మాలు జరుగుతున్నాయని అన్నారు. 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ సహకారంతో బోయవీధిలో పైలెట్ వాటర్ స్కీమ్, సామాజిక భవనం ప్రహరీ నిర్మాణం, కస్తూరిభా గాంధీ పాఠశాల రోడ్డు నిర్మాణం వంటివి ఎన్నో ఉన్నాయని అన్నారు. మన ప్రియ తమ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రోద్భలంతో ఇంకా మంచి అభివృద్ధిని భీమిలి ప్రజలు చూస్తారని గంటా నూకరాజు ఆశాభా వం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సంకురుభక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, అప్పికొండ నర్సింగరావు, కొక్కిరి అప్పన్న, జలగడుగుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీలు - పారిశుద్ధ్య పనులు పరిశీలన



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** జిల్లా పరిషత్ కార్యనిర్వాహక అధికారి (సీఈవో) బి.సత్యనారాయణ మంగళవారం మండలం లోని గుడివాడ, మరుపల్లి గ్రామాల్లో పారిశుధ్య పనులపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముందుగా ఆయన గుడివాడ గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి, అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. గుడివాడలో ఐవిఆర్ఎస్ కాల్స్‌ను కూడా తనిఖీ చేశారు. మరుపల్లిలో పారిశు ధ్య పనులను పరిశీలించిన తర్వాత సచివాలయం సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.కళ్యాణి, డిప్యూటీ ఎంపీడీవో జనార్దన్ రావు, కార్యదర్శి మంత్రి రమణ తదితరులు పాల్గొన్నారు.

# మయూరి శ్యామ్ యాదవ్‌కి దక్కిన విశ్వం వరల్డ్ రికార్డ్




**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు పట్టణంలోని ప్రముఖ సామా జికవేత్త సేవా దృక్పరుడు డాక్టర్ బండి శ్యామ సుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) మరొక అరుదైన రికార్డ్ సాధించడం జరిగింది. మయూరి శ్యామ్ యాదవ్ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు గుర్తించి "విశ్వం వరల్డ్ రికార్డ్" అవార్డు ఇవ్వ డం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లా డుతూ నాకు ఈ అవార్డు దక్కడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇదేవిధంగా విద్యా, వైద్యం మరియు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఆ దేవ దేవుడు శ్రీకృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు నాకు జన్మనిచ్చినటువంటి తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి వనమ్మ, కృష్ణయ్య దీవెనలతో పాటు మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కళ్యాణ మండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి : మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజ్ కుమార్



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** వచ్చే నెల 13వ తేదీన జరగ నున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కోర్ట్ ప్రాంగణంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ కేసులను, ఈ లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యేలా న్యాయవాదులు తమ వంతు ప్రయత్నం చేయాలని సూచించారు. కక్షిదారులకు రాజీయే రాజమార్గం అని తెలియ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఉప్పలపాటి రమేష్ రాజు, గండి విద్యాసాగర్, లక్ష్మణరావు, సాయి, శేఖర్, రాంబాబు, శీరవాసు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ‘ఆంధ్ర కింగ్’ రన్ టైమ్ ఎంతంటే..



రామ్ పోతినేని, మైత్రీ మూవీ మేకర్స్ కాంబినేషన్‌లో వస్తున్న ‘ఆంధ్ర కింగ్ తాలూకా’ విడుదలకు సిద్ధమవుతోంది. నవంబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ సినిమాపై ఇండస్ట్రీలో మంచి అంచనాలే ఉన్నాయి. నిన్న కర్నూలులో జరిగిన భారీ ఈవెంట్‌లో ట్రైలర్ విడుదల చేయగా, దానికి ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ అందుతోంది. ముఖ్యంగా రామ్ ఎనర్జీ, ఫ్యాన్ ఎమోషన్ బాగా వర్కవుట్ అయినట్లు కనిపిస్తోంది. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన ఒక ఆసక్తికరమైన అప్డేట్ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. అదే సినిమా రన్ టైమ్. లేటెస్ట్ టాక్ ప్రకారం, ఈ సినిమా నిడివి సుమారు 165 నిమిషాలు, అంటే 2 గంటల 45 నిమిషాల పాటు ఉండబోతోందట. సాధారణంగా ఈ మధ్య కాలంలో వచ్చే కమర్షియల్ సినిమాలు 2 గంటల 30 నిమిషాల లోపే ఉంటున్నాయి. ఆ లెక్కన చూస్తే ఇది కొంచెం నిడివి ఎక్కువే అని చెప్పాలి. గతంలో ‘మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి’ వంటి క్లాసీ హిట్ ఇచ్చిన దర్శకుడు మహేష్ బాబు పి, ఈసారి ఒక ఎమోషనల్ డ్రామాను ఎంచుకున్నారు. ఒక అభిమాని జీవితాన్ని, అతని ఎమోషన్స్‌ని డీటైల్డ్‌గా చూపించడానికి దర్శకుడు ఇంత సమయం తీసుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. కథలో విషయం ఉంటే ఆడియన్స్ గంటల తరబడి కూర్చోవడానికి రెడీగానే ఉంటారు కాబట్టి, మేకర్స్ ఈ రన్ టైమ్‌ని లాక్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర ‘సూపర్ స్టార్’ పాత్రలో కనిపించనున్నారు. ఆయన పాత్ర నిడివి కూడా ఎక్కువే ఉండొచ్చు. అలాగే హీరోయిన్ గా భాగ్యశ్రీ బోర్సే, ఇతర కీలక పాత్రల్లో మురళీ శర్మ, రావు రమేష్, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్ వంటి భారీ తారాగణం ఉంది. వీరందరి పాత్రలకు సరైన న్యాయం చేయాలంటే ఆ మాత్రం సమయం అవసరమేనేమో. ఇప్పటికే వివేక్ మెర్విన్ అందించిన పాటలు చార్ట్ బస్టర్స్‌గా నిలిచాయి. మ్యూజిక్ పరంగా సినిమా సక్సెస్ అయ్యింది. ఇప్పుడు ఈ ‘లాంగ్ రన్ టైమ్’ వార్త నిజమైతే, ఫస్ట్ హాఫ్, సెకండ్ హాఫ్ లో స్క్రీన్ ప్లే ఎంత గ్రిప్పింగ్‌గా ఉంటుందనేది కీలకం. ఎక్కడా బోర్ కొట్టకుండా కథను నడిపిస్తే, ఈ నిడివి సినిమాకు ప్లస్ అవుతుంది తప్ప మైనస్ కాదు. అయితే, ఈ రన్ టైమ్‌పై నిర్మాణ సంస్థ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. సెన్సార్ పూర్తయితే అసలు నిడివిపై పూర్తి క్లారిటీ వస్తుంది. రిలీజ్ కు ఇంకా వారం రోజులే సమయం ఉండటంతో, ఎడిటింగ్ వర్క్ చివరి దశలో ఉంది. మరి ఈ ఎమోషనల్ రైడ్ ప్రేక్షకులను ఎంతవరకు మెప్పిస్తుందో చూడాలి.

# వారణాసి టైటిల్ ఇంగ్లీష్‌లోనే ఎందుకంటే..?




రాజమౌళి వారణాసి సినిమా గ్లింప్స్ రిలీజైనప్పటి నుంచి ఏదో ఒక విధంగా సినిమా గురించి సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది. కొందరు సినిమాపై పాజిటివ్‌గా రెస్పాండ్ అవుతుందో మరికొందరు రాజమౌళి స్పీచ్‌పై నెగిటివ్‌గా స్పందిస్తున్నారు. ఈ టైంలోనే వారణాసి టైటిల్ పై కూడా వివాదం మొదలైంది. ఆ టైటిల్‌ని ఆల్రెడీ రెండేళ్ల క్రితమే సుబ్బారెడ్డి అనే డైరెక్టర్ రిజిస్టర్ చేయించాడు. రాజమౌళి వారణాసి గ్లింప్స్ రిలీజ్‌కు రెండు రోజుల ముందే ఒక పోస్టర్ కూడా వదిలారు. ఐతే అవేవి పట్టించుకోకుండా మహేష్ సినిమాకు రాజమౌళి వారణాసి అని టైటిల్ లాక్ చేశాడు. ఐతే సుబ్బారెడ్డి తను రిజిస్టర్ చేయించుకున్న టైటిల్ ఎలా వాడతారంటూ ఫిల్మ్ ఛాంబర్‌లో కంప్లైంట్ రైజ్ చేశాడట. ఐతే ఒక్క తెలుగులో తప్ప రాజమౌళి మిగతా భాషల్లో వారణాసి టైటిల్ రిజిస్టర్ చేయించారని తెలుస్తుంది. అందుకే సినిమా టైటిల్‌ని తెలుగులో కాకుండా ఇంగ్లీష్‌లో వేశారని చెబుతున్నారు. సో వారణాసి ఇంగ్లీష్ టైటిల్ వేయడానికి రీజన్ తెలుగులో ఆల్రెడీ టైటిల్ రిజిస్టర్ అయిందన్న కారణమన్నమాట. మరి వారణాసి ఇంగ్లీష్ టైటిల్‌తోనే సినిమా కూడా రిలీజ్ చేస్తారా లేదా ఆ టైటిల్ విషయంలో ఆ డైరెక్టర్‌తో బేరసారాలు చేస్తారా అన్నది చూడాలి. ఏది ఏమైనా వారణాసి గ్లింప్స్ నుంచి సినిమా గురించి పాజిటివిటీ కన్నా ఎక్కువ నెగిటివిటీ రన్ అవుతుంది. దీని వెనుక రీజన్స్ ఏమైనా సరే తెలుగు సినిమాను హాలీవుడ్ రేంజ్‌కి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్న రాజమౌళి మీద ఇలాంటి నెగిటివిటీ ఏమాత్రం కరెక్ట్ కాదని చెప్పొచ్చు. ఇక మహేష్ ఫ్యాన్స్ మాత్రం వారణాసి మీద జరుగుతున్న మిగతా ఇష్యూస్ అన్నీ పక్కన పెట్టి గ్లింప్స్‌లో జక్కన్న ఇచ్చిన క్లూస్ తో ఇంకాస్త డీటైలింగ్‌కి ట్రై చేస్తున్నారు. అంతేకాదు సినిమాలో రుద్ర పాత్రలో మహేష్ లుక్ ఫ్యాన్స్‌కి సూపర్ ఫీస్ట్ అందించారు.


ఐతే రాముడిగా మహేష్ లుక్ ఎలా ఉంటుంది అనుకుంటూ ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైట్ అవుతు న్నారు. ప్రియాంకా చోప్రా మందాకినిగా చేస్తున్న ఈ సిని మాలో విలన్ కుంభ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ అదరగొట్టబోతున్నాడు. ఈ సినిమాకు కీరవాణి మరోసారి తన అద్భుతమైన మ్యూజిక్‌తో సినిమా రేంజ్ పెంచాలని చూస్తున్నారు. ఆల్రెడీ గ్లోబ్ ట్రొట్టర్ సంచారి సాంగ్ సెన్సేషన్‌గా మారగా సినిమాలో మ్యూజిక్ పరంగా కూడా నెక్స్ట్ లెవెల్ అనిపించేలా కీరవాణి ఎఫర్ట్స్ పెడుతున్నారని తెలుస్తుంది. మహేష్ రాజమౌళి వారణాసి సినిమా 2027 సమ్మర్ రిలీజ్ టార్గెట్ పెట్టుకున్నారట. ఐతే రీసెంట్‌గా జరిగిన వారణాసి గ్లింప్స్ ఈవెంట్‌లో రిలీజ్ ఎప్పుడన్నది రాజమౌళి చెప్పలేదు కానీ కీరవాణి హింట్ ఇచ్చేశారు.

# కార్తీ టైటిల్‌తోనే కట్టిపడేశాడుగా!




కంటెంట్ బావుంటే ఏ జానర్ సినిమాలైనా, ఏ భాషకు సంబంధించిన సినిమాలైనా తెలుగు ఆడియన్స్ గుండెల్లో పెట్టుకుంటారు. ఈ మాటను ఒకరు కాదు, పరాయి భాషలకు చెందిన ఎంతోమంది సెలబ్రిటీలే చెప్పారు. ఈ నేపథ్యంలోనే తమిళ సినిమాలను తెలుగులోకి డబ్బింగ్ చేసి రిలీజ్ చేస్తూ ఉంటారు. అయితే సినిమాను డబ్బింగ్ చేసినా మేకర్స్ మాత్రం అదే టైటిల్‌తో ఆ సినిమాలను తెలుగులోకి రిలీజ్ చేస్తూ రావడం ఈ మధ్య చాలా కామన్ అయిపోయింది. ఇప్పటికే అలా ఎన్నో సినిమాలు ఒకే టైటిల్ తో తమిళం, తెలుగులో రిలీజయ్యాయి. తెలుగులో రిలీజ్ చేస్తూ తమిళ టైటిల్ ఏంటని అడిగితే పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ అవుతున్న సినిమా కాబట్టి ఒకటే టైటిల్ ఉండాలని, లేకపోతే ఆడియన్స్ కన్‌ఫ్యూజ్ అయిపోతారని తమ నిర్ణయాన్ని సమర్థించుకుంటారు కానీ తెలుగు ఆడియన్స్‌కు అనుకూలంగా టైటిల్‌ను మాత్రం మార్చే ప్రయత్నం ఇప్పటివరకు ఎవరూ చేయలేదు. కానీ ఇప్పుడు కార్తీ మాత్రం తన అప్ కమింగ్ మూవీ వా వాతియార్‌ను తెలుగులో అన్నగారు వస్తారు అనే టైటిల్‌తో రిలీజ్ చేయబోతున్నారు. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో కార్తీకి జోడీగా కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. కార్తీ తమిళ హీరో అయినప్పటికీ అతనికి తెలుగులో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆ ఫాలోయింగ్ వల్లనే కార్తి తెలుగులో సొంతంగా డబ్బింగ్ కూడా చెప్పుకుని ఆడియన్స్‌కు తన ప్రేమను వ్యక్తపరుస్తూ వస్తున్నారు. ఇప్పుడు తన టైటిల్‌ను కూడా తెలుగులోకి మార్చడమే కాకుండా అన్నగారు వస్తారు అని తెలుగుదనం ఉట్టిపడే టైటిల్‌ను వాడి తెలుగు ఆడియన్స్‌ను ఆకట్టుకుంటున్నారు కార్తీ. రెండేళ్లుగా నిర్మాణంలోనే ఉన్న ఈ మూవీ షూటింగ్ ఎప్పుడో పూర్తైంది కానీ సినిమా ఎప్పటికప్పుడు వాయిదా పడుతూనే వస్తుంది. నలన్ కుమార్ స్వామి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా డిసెంబర్‌లో రిలీజవుతుందని మేకర్స్ చెప్తున్నప్పటికీ తాజాగా రిలీజైన పోస్టర్‌లో రిలీజ్ డేట్‌ను ప్రస్తావించకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. గత కొంతకాలంగా సరైన సక్సెస్ లేక ఇబ్బంది పడుతున్న కార్తీ ఈ సినిమాతో మంచి హిట్ ను అందుకుంటే ఈ హిట్ కార్తీ నుంచి తర్వాత రాబోయే సర్దార్2 కు ఉపయోగపడే ఛాన్సుంది. మరి చూడాలి అన్నగారు వస్తారు ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో.

# తమ్ముడూ నేనున్నానంటే కారణం నువ్వే : రామ్



ఎనర్జిటిక్ స్టార్ ఉస్తాద్ రామ్ హీరోగా మహేష్ బాబు పి డైరెక్షన్‌లో తెరకెక్కిన సినిమా ఆంధ్రా కింగ్ తాలూకా. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమాలో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్స్ హీరోయిన్‌గా నటించింది. నవంబర్ 27న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కర్నూలులో జరిగింది. చిత్ర యూనిట్ సమక్షంలో జరిగిన ఆంధ్రా కింగ్ తాలూకా ఈవెంట్‌కి రామ్ ఫ్యాన్స్‌తో పాటు సినీ అభిమానులు ఎంతోమంది అటెండ్ అయ్యారు. ఈ ఈవెంట్‌లో రామ్ స్పీచ్ ఫ్యాన్స్‌ని హుశారెత్తించేలా చేసింది. ముఖ్యంగా ఒక అభిమాని ఎలా ఉంటాడు అన్న కాన్సెప్ట్‌తోనే తీసిన ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా అని అన్నారు రామ్. తన ప్రతి ఒక్క ఫ్యాన్‌ని ఉద్దేశించి మాట్లాడుతూ తమ్ముడూ నువ్వు ఉన్నావని నాకు తెలియకపోవచ్చు.. కానీ నేను ఒకడిని ఉన్నానంటే కారణం మాత్రం నువ్వే అని అన్నారు రామ్. రామ్ స్పీచ్ మొదలు పెట్టడమే ఎలా ఉంది ట్రైలర్ అని ఫ్యాన్స్‌ని అడిగాడు. ఇప్పటిదాకా బ్యాక్ టు బ్యాక్ మాస్ సినిమాలు చేశా.. ఇది వెరీ ఎమోషనల్ మూవీ.. మదర్ సెంటిమెంట్, ఫాదర్ సెంటిమెంట్, లవ్ స్టోరీస్ అన్నీ చేశా.. కానీ ఈ సినిమాకు ఫీలైన ఎమోషన్ ఏ సినిమాకు ఫీల్ అవ్వలేదని అన్నారు. ఎందుకంటే ఆ టైప్ కనెక్షన్ మనదని ఫ్యాన్స్‌ని ఉద్దేశించి చెప్పారు రామ్. ఇప్పటిదాకా నేను మిమ్మల్ని చూడలేదు.. మీరు నన్ను లైవ్‌లో చూడలేదు. కానీ ఎప్పటినుంచో తెలుసు అన్న ఫీలింగ్ ఉంది చూశారా అదే ఈ సినిమా అని అన్నారు రామ్. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా కెరీర్‌లోనే వన్ ఆఫ్ ది మోస్ట్ పర్సనల్ ఫిల్మ్ అని అన్నారు రామ్. ఈ విషయాన్ని డైరెక్టర్ మహేష్‌కి ఎప్పుడూ చెబుతానని అన్నాడు. ఎప్పటి నుంచో నా మనసులో ఉన్న ఎమోషన్స్ అన్నీ ఈ సినిమాలో ఉన్నాయి. ఈ సినిమాకు బ్యూటిఫుల్ టీం కుదిరిందని.. ఒక సినిమా బాగా రావడానికి టీం బాగా సపోర్ట్ చేయాలి ఈ సినిమాకు అది కుదిరిందని అన్నారు రామ్. ముఖ్యంగా మైత్రి రవి ప్యాషనేట్ ప్రొడ్యూసర్.. ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్‌గా సినిమాను నెత్తి మీద పెట్టుకున్నారు. ఇప్పుడు మన నెత్తి మీద పెట్టారని అన్నారు రామ్. మ్యూజిక్ డైరెక్టర్ వివేక్ అండ్ మెర్విన్.. పల్లవి చరణ్‌లాగా ఉంటారు. ఈ మూవీతో తెలుగు పరిశ్రమకు వస్తున్నారు. వన్ ఆది ది బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్స్ అవుతారని అన్నారు రామ్. తెలుగులో ఫ్రెష్ సౌండ్ కావాలనే వీళ్లను తీసుకున్నాం.. మీరు విన్న పాటలు బాగున్నాయంటే అది వాళ్ల వర్క్ అని అన్నారు. ఈ సినిమాలో ఉపేంద్ర సూపర్ స్టార్‌గా చేశారు. ఈ సినిమాతో ఆయన నేను బాగా కనెక్ట్ అయ్యామని అన్నారు రామ్. ఇక ఫ్యాన్స్‌ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఈ సినిమా మీ గురించే.. మిమ్మల్ని తీసుకెళ్లి అక్కడ పెట్టానని అన్నారు రామ్. హీరోయిన్ భాగ్యశ్రీ గురించి రామ్ మాట్లాడుతూ.. చాలా ఏళ్ల తర్వాత గ్లామర్ గా కనిపిస్తూ బాగా పెర్ఫార్మ్ చేసే హీరోయిన్ వచ్చింది. ఆమె రేర్ కాంబినేషన్ అని అన్నారు రామ్. డైరెక్టర్ మహేష్ చూడటానికి చాలా ఇన్నోసెంట్‌గా ఉంటాడు.. కానీ ట్రైలర్ చూశారుగా అని అన్నారు రామ్. ఈమధ్య సౌండ్ ఎక్కువ ఉన్న సినిమాలు వస్తున్నాయి.. నేను అలాంటి సినిమాలే చేశా.. కానీ ఈ సినిమా మనలో సౌండ్స్ వచ్చేలా చేస్తుంది. మనం ఊగిపోతామని అన్నారు రామ్. ట్రైలర్ చూస్తేనే అది తెలుస్తుందని అన్నారు. ఇక ఈ ఈవెంట్‌కి కోపరేట్ చేసిన పోలీస్ సిబ్బందికి థాంక్స్ చెప్పారు రామ్. రీసెంట్‌గా జరిగిన కర్నూలు యాక్సిడెంట్ కి ఒక డ్రంక్ అండ్ డ్రైవ్ వ్యక్తి కారణం. అతనొక్కడు తాగడం వల్ల 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్లీజ్ డోంట్ డ్రంక్ అండ్ డ్రైవ్ అని అన్నారు రామ్. ఇక చివర్లో ఫ్యాన్స్‌ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఒక్కొక్కడికి

# అవకాశాల వేదికగా విశ్వవిద్యాలయం.. లక్ష్యసాధన దిశగా సాగాలి

- నూతన విద్యార్థులకు వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు పిలుపు
- విక్రమ సింహపురి వర్సిటీలో ఘనంగా 'స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్'






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో నూతన విద్యార్థుల కోసం నిర్వహించిన 'స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్' మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి : వీసీ**

ఈ సందర్భంగా వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విశ్వవిద్యాలయాన్ని విద్యార్థులు ఒక అవకాశాల వేదికగా మలుచుకోవాలని సూచించారు. విద్య అంటే కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాదని, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, సామాజిక బాధ్యత ఇందులో అంతర్భాగమని తెలిపారు. నూతన విద్యా విధానంలో విద్యార్థి కేంద్రిత అభ్యాసం, పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఉందని, వర్సిటీ అందించే వనరులను, అధ్యాపకుల మార్గదర్శకత్వాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.

**స్వీయ క్రమశిక్షణ ముఖ్యం: రిజిస్ట్రార్**

గౌరవ అతిథిగా పాల్గొన్న రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యా ప్రస్థానం ఆరంభం నుంచే స్వీయ క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకోవాలన్నారు. పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావడానికి పుస్తక జ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, సమస్య పరిష్కారం వంటి నైపుణ్యాలు ఎంతో అవసరమని తెలిపారు. సెమినార్లు, వర్క్‌షాప్‌లలో చురుకుగా పాల్గొనడం ద్వారా ఉపాధి, పరిశోధన రంగాలలో మెరుగైన అవకాశాలు పొందవచ్చని సూచించారు.

**సర్వతోముఖాభివృద్ధికి బాటలు**

డీన్, స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ ఆర్.ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సంక్షేమానికి వర్సిటీ కట్టుబడి ఉందన్నారు. కొత్త వాతావరణానికి అలవాటు పడటంతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొని వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలని కోరారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తమ విభాగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.విజయ మాట్లాడుతూ.. విద్యార్థి జీవితం ఒక కొత్త ఆరంభమని, మార్కులకే పరిమితం కాకుండా మనసును మెరుగుపరచుకునే ప్రక్రియగా విద్యను చూడాలన్నారు. ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టుల ద్వారా అనుభవం గడించాలని, గురువుల పట్ల గౌరవం, సహ విద్యార్థులతో సత్సంబంధాలు కలిగి ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యత

- మొదటి మూడు రోజులకు ఆన్ లైన్‌లో ఈ-డిప్ ద్వారా టోకెన్లు జారీ - చివరి ఏడు రోజులు వైకుంఠం-2 ద్వారా వైకుంఠ ద్వారా దర్శనాలు - అన్నమయ్య భవన్‌లో జరిగిన టిటిడి బోర్డు మీటింగ్ - పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే, బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు నిర్వహించనున్న పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకే ప్రాధన్యతనిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. వైకుంఠ ద్వార దర్శన విధి విధానాలపై మంగళవారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టీటీడీ చైర్మన్ అధ్యక్షతన ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు 10 రోజులకు గాను 182 గంటల దర్శన సమయంలో దాదాపు 164 గంటల దర్శనం సామాన్య భక్తులకు కేటాయిస్తున్నట్లు చెప్పారు. మొదటి మూడు రోజులు శ్రీవాణి దర్శనాలను, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దు చేస్తున్నామన్నారు. ఈ పది రోజుల పాటు శ్రీవారి ఆలయంలో ఆర్జిత సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేస్తున్నామని పేర్కొన్నారు. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా సిఫార్సు లేఖలు స్వీకరించబడవని, మొదటి మూడు రోజులకు అన్ని టోకెన్లు కేవలం ఆన్ లైన్ ఈ-డిప్ ద్వారానే కేటాయింపు జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్లలో పారదర్శకత పాటించేందుకు మొదటి మూడు రోజులకుగాను భక్తులు టీటీడీ వెబ్ సైట్, మొబైల్ యాప్, వాట్సాప్ ద్వారా ఈ-డిప్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉందన్నారు. నవంబర్ 27 నుండి 1వ తేది వరకు భక్తులు టోకెన్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వెల్లడించారు. జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకు 5 వేల టోకెన్ల చొప్పున స్థానికులు ఫస్ట్ ఇన్ ఫస్ట్ ఔట్ పద్ధతిలో బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని పరకామణి కేసును నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదించేందుకు బోర్డు నిర్ణయించింది. ఈ కేసులో ఎంతటి వారున్నా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేయాలని తీర్మానం చేశారు. ఈనెల 27వ తేదిన అమరావతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో రెండో ప్రాకారం నిర్మాణానికి భూమిపూజలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారని పేర్కొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట రేబాల వారి వీధి జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు వారోత్సవాల్లో భాగంగా ఆర్. ఎస్.ఆర్.పాఠశాల విద్యార్థులు ఏసీ నగర్ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, వకృత్వ పోటీలు, ప్రజాసైన్స్ వేదిక నెల్లూరు పట్టణ అధ్యక్షులు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వారోత్సవాలలో భాగంగా చివరి రోజున బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కుమార్ రాజా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ సునీత, గ్రంథాలయ సిబ్బంది కృష్ణయ్య, జితేంద్ర, మాధురి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా చందమామ బిస్కెట్ పేపర్‌పై కార్వింగ్ చిత్రాలు








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా మణుగూరు మండలం వీరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రముఖ చిత్రకారుడ తెలుగు పండిట్ సోమా పద్మారత్నం అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా చందమామ బిస్కెట్ పేపర్‌పై క్వారింగ్ చిత్రాలు అద్భుతంగా వేశారు. ఈ సందర్భంగా సోమా మాట్లాడుతూ అంతర్జాతీయ పురుషుల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 19న అంతర్జాతీయ స్థాయిలో జరుపబడే ఉత్సవం 1992 ఫిబ్రవరి 7న ప్రొఫెసర్ థామస్ ఓస్టర్‌చే ఈ దినము ప్రారంభించబడిననూ ట్రీనిడాడ్. టాబాగో. దేశస్తులు దీనికి కొత్త ఊపిరులు ఉదారు దక్షిణ ఐరోపాకు చెందిన మల్టా దీవిలో ఈ ఉత్సవాన్ని 1994 ఫిబ్రవరి 7 నుండి క్రమం తప్పకుండా జరుపుతున్నారు. ఈ ఉత్సవాన్ని సుదీర్ఘకాలంగా జరుగుతున్నది మాల్టా వారే ఇది ఐక్యరాజ్యసమితి ఆమోదంతో మొదటగా ట్రిని డాడ్ ట బాగోలో 1999లో ప్రారంభించబడింది అని తెలియజేశారు.

# శివయ్య రథోత్సవంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం : విబిఆర్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శివమాల ధరించి... ఇరుముడి కట్టి...వేలాదిగా భక్తులు తరలివచ్చిన వేళ స్వయంభువుగా వెలసియున్న మూలపేట శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్తీక మాసం సందర్భంగా ఈ నగరోత్సవంలో తాను తొలిసారిగా పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం రంగనాయకులపేట శ్రీ రంగనాథ స్వామి ఆలయం నుండి బయలుదేరిన రథోత్సవంలో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొని స్వయంగా ఆ భోళా శంకరుని రథాన్ని ముందుకు నడిపించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. గత 13 ఏళ్లుగా ఆల్తూరు గిరీష్ రెడ్డి ఆధ్వర్యంలో మూలపేట మూలస్థానేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయన్నారు. తొలిసారిగా తాను ఈ రథోత్సవంలో పాల్గొనడం జరిగిందని, వేలాది మంది భక్తులు మాలలు ధరించి స్వామివారి కృపకు పాత్రులవుతున్నారనీ, ఆ పరమశివుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ రథోత్సవంలో టిడిపి నేతలు ఆనం రంగ మయూర్ రెడ్డి, లెక్కల వెంకారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా తిరుపతి జిల్లాలోని ఐదుగురు తహసీల్దార్లకు డిప్యూటేషన్

**డక్కిలి, (రాజధాని వార్తలు):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 23న పుట్టపర్తి, శ్రీ సత్యసాయి జిల్లాకు చేసే పర్యటన నేపథ్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్. ఐఏఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. సీసీఎల్ఏ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లాలో పనిచేస్తున్న ఐదుగురు తహసీల్దార్లను ప్రత్యేక డ్యూటీ కోసం శ్రీ సత్యసాయి జిల్లాకు డిప్యూటేషన్‌పై పంపుతున్నారు. సీసీఎల్ఏ కార్యాలయం (మంగళగిరి) నుండి వచ్చిన ఉత్తర్వుల ప్రకారం పాకాల తహ సీల్దార్ ఎం.సంథోష్ సాయి, ఆర్‌సీ పటం తహసీల్దార్ మధుసూదనరావు, డక్కిలి తహసీల్దార్ ఎం.శ్రీనివాసులు, చిత్తమూరు తహసీల్దార్ ఎం.నరేష్, తాడ తహసీల్దార్ పి.సారత్ బాబు 23న జరిగే పీఎం పర్యటనలో ప్రోటోకాల్, రెవెన్యూ సంబంధిత విధులు నిర్వహించాల్సి ఉంటుంది.

అయితే, తాడ తహసీల్దార్ పి.సారత్ బాబు 19న గూడూరు VII అదనపు జిల్లా జడ్జి ముందు EP No.11/2024 కేసులో హాజరు కావలసి ఉండటంతో, ఆయన స్థానంలో సూళ్లూరుపేట తహసీల్దార్ పి.గోపీనాథ్‌ను డిప్యూట్ చేస్తున్నట్టు కలెక్టర్ ఉత్తర్వుల్లో తెలిపారు. ఈ అధికారులు 18వ తేదీ మధ్యాహ్నం తర్వాత రిలీవ్ అవ్వాలని, 19వ తేదీకి ముందుగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ వద్ద హాజరు కావాలని ఆదేశించారు. వారి స్థానంలో సంబంధిత మండలాల్లో తహసీల్దార్లకు ఫుల్ అడిషనల్ ఛార్జ్, శ్రీ సత్యసాయి జిల్లాకు పంపబడిన తహసీల్దార్ FAC బాధ్యతలు చేపట్టే తహసీల్దార్. 1 ఎం. సంథోష్ సాయి - పాకాల కె.పి.భాగ్యలక్ష్మి, తహసీల్దార్, చిన్నగొత్తిగళ్ళు. 2 మధు సూదనరావు - ఆర్‌సీ పటం ఏ.శివరాం సుబ్బయ్య, తహసీ ల్దార్, చందనగిరి. 3 ఎం. శ్రీనివాసులు - డక్కిలి ఎస్.వి.నరసింహారావు, తహసీల్దార్, వెంకటగిరి. 4ఎం.నరేష్ - చిత్తమూరు సయ్యద్ ఇక్బాల్, తహసీల్దార్, వకాడు. 5 పి.గోపీనాథ్ - సూళ్లూరుపేట కె.రవికుమార్, DAO, ఆర్‌డీ కేటాయించినట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు.

# చిన్నారి విజయ భాస్కర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు హాజరైన వేమిరెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అరవింద నగర్ నారాయణ ఐఐటి జూనియర్ కళాశాల డీన్ జెట్టి సుధాకర్ రెడ్డి, జ్యోత్స్న రెడ్డి దంపతుల కుమారుడు జెట్టి విజయభాస్కర్ రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలకు నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు. మంగళవారం నగరంలోని స్థానిక హరిత టూరిజం హొటల్లో జరిగిన ఈ వేడుకల్లో వి బి ఆర్‌తోపాటు నారాయణ విద్యాసంస్థలకు చెందిన పలువురు ఉద్యోగులు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారి విజయభాస్కర్ రెడ్డిని ఆశీర్వదించారు.

# కావలి కాలువకు సోమశిల జలాలు విడుదల

### - చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం - రెండవ పంటకు సాగునీరు విడుదల ఎంతో సంతోషకరం
### - ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి - సంగం వద్ద సోమశిల జలాల విడుదల - రైతాంగంలో ఆనందం వెల్లువ






**సంగం, (రాజధాని వార్తలు):** సంగం వద్ద కావలి కాలువకు సోమ శిల జలాలను విడుదల చేసి, రెండవ ఫేస్‌లో రబ్బి పంటలకు నీటిని అందించేందుకు చేపట్టిన బృహత్తర కార్యక్రమంలో ఉ దయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి మరియు సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు ప్రజాప్రతినిధులు జలవిడుదలను అధికారికంగా ప్రారంభించి, రైతాంగంలో ఆనందం వెల్లివిరి సెల చేశారు. ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, యువనేత మంత్రి నారా లోకేష్ బాబు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించేందుకు ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా పడి అన్ని ప్రాజెక్టులు, చెరువులలో పుష్కలంగా నీరు నిండి పోయి నిండుకుండలను తలపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పుష్కల వర్షాల వరదతో ఎన్నడూ లేని విధంగా రెండవ కారు పంటకు నీరు విడుదల చేయడం రైతులకు ఎంతో ఆశాజనకమని, ఇది వ్యవసాయ రంగానికి పునర్జీవం నింపే నిర్ణయమని తెలిపారు. అలాగే, రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ నిర్ణయాలను కూడా ఆయన వివరించారు. రేపు రెండో విడతగా రాష్ట్ర ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ప్రతి రైతు ఖాతాలో 5,000 రూపాయలు జమ చేయనున్నదని, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా అదనంగా 2,000 రూపాయలు రైతులకు చేరనున్నాయని పేర్కొన్నారు. ఈ రెండు పథకాల మద్దతుతో రైతుల భుజాలపై ఉన్న ఆర్థికభారం కొంతవరకు తగ్గి, పంట సాగు మరింత సులభమవుతుందని అన్నారు.

అదేవిధంగా జల్ జీవన్ మిషన్ ద్వారా సోమశిల జలాలను ఉ దయగిరి నియోజక వర్గంలోని ప్రతి ఒక్క ఇంటికి త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల టిడిపి అధ్యక్షులు బాణా శ్రీనివాసులు రెడ్డి, సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసు



యాదవ్, సాగునీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత గిరిజన మైనార్టీలపై జరిగే దాడులను అరికట్టాలి : సిపిఐ నిరసన

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎస్సీ, ఎస్టీ బీసీలపైన దాడులను ఖండించాలని నరసన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎస్సీ, ఎస్టీ బీసీలపైన దాడులను ఖండించాలని నిరసన కార్యక్రమం నిరసన కార్యక్రమం జరిగింది ముఖ్య అతిథులుగా సిపిఐ నాయకులు మించల శివ కుమార్ రోడ్డ గోపి పాల్గొని మాట్లాడుతూ దేశంలో దళితులు గిరిజనులు మైనార్టీలు మహిళ లపై జరుగు దాడుల వ్యతిరేకంగా జన గణనలో కుల గణన చేపట్టాలని అన్నారు సామాజిక న్యాయం సమానత్వ సాధన ఆత్మ గౌరవం కోసం దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు జరుగు తున్నాయని కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం లోకి చేపట్టిన 11 సంవత్సర కాలంలో దళిత గిరిజన మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరి పోయాయనే దేశంలో మతోన్మాద పాలన సాగుతుందని అణిచివేత అంటరానితనం కుల మత వివక్షత హింస పెట్రేగిపో తున్నాయని ఆర్‌ఎస్‌ఎస్ సంఘ పరివార్ కన్ను సన్నులలో భారత రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారని రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం సమానత్వం సౌ బత్యాత్రానికి పాత్ర వేస్తున్నారని మండిపడ్డారు భారత రాజ్యాంగం ప్రజాస్వామిక హక్కులను హరించే దుష్టశక్తులను తిప్పకొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమిం చాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షిం




చుకునేందుకు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు లౌకిక వ్యవ స్థను కాపాడేందుకు మనమంతా బుద్ధిమంచాలని కోరారు. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనకబడిన పొలాలు వెనకబడిన కులాలు ఉన్నాయని గత స్థానిక సంస్థలలో బీసీలకు కేటాయిం చిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారని మండిపడ్డారు తెలం గాణలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కుల గణన చేపట్టి అందుక అనుగుణంగా జెస్సీ, ఎస్టీ బీసీ వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండో బిల్లులు ఆమో దించిందని అదే విధంగా మన రాష్ట్రంలో కూడా జనగణలలో కులగణన చేపట్టి కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నది, ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి చందు ఏఐటీయూసీ నాయకులు మురళి జనార్ధన్ మోహన్ అంకయ్య ప్రవీణ్ శ్రీను నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల సహకారంతో మన బ్యాంకును అభివృద్ధి చేస్తాం : చైర్మన్ ఖాదర్ భాషా




**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేది నుండి 20 వ తేది వరకు జరుపబడు అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగముగా అనగా 18.11.2025 వ తేది మంగళవారం రాష్ట్ర సహకార శాఖ వారి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఆవరణలో తిరుపతి జిల్లా సహకార శాఖ తరపున శ్రీకాళహస్తి సబ్ డివిజనల్ కో ఆప్ ఆఫీసర్ విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాంకు పాలక మండలి చైర్మన్ ఎస్.ఖాదర్ బాషా అధ్యక్షతన మరియు పాలక మండలి సభ్యులు, బ్యాంకు సిఈఓ ధనంజయులు, అకౌంటెంట్ రవి తదితరులు అందరు సహకార పతాకమునకు పూజ నిర్వ హించి గౌరవ వందనం సమర్పించారు. చైర్మన్ ఖాదర్ భాషా మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం మరియు శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సహకారంతో ఈ బ్యాంకును అభివృద్ధి చెందుటకు పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు తోడ్పడాలని, అలాగే అన్ని బ్యాంకులు కన్నా తక్కువ వడ్డీకే బంగారు తాకట్టు రుణం అందిస్తున్నామని, ఈ సదాఅవకాసం పట్టణ ప్రజలు ఉపయో గించుకోవాలని తెలిపారు.

# 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు




**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు మరియు మహిళా సాధికారత, సహకార సంస్థల యొక్క బలోపేతం అనే అంశంపై ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు పెద్దపీట వేశారని, మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రతి మహిళ కూడా పొదుపులో ఉండాలని, పొదుపులో లేని వాళ్లను ఆర్పీల ద్వారా పొదుపులో చేర్చాలని, పొదుపు ద్వారా వచ్చే లోన్స్ అన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. పొదుపు మహిళలకు పొదుపు సంఘాల్లో ఏవైనా సమస్యలు ఉంటే, మీరందరూ కలిసి కూర్చొని ఆ సమస్యలను పరిష్కరించుకోవా లని, మీ సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో మెప్మా సీవో నర్మద దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో ఉండే మెప్మా, ఆర్పీలు, అందరికీ అందుబాటులో ఉంటారని, బాగా పని చేస్తారని తెలియజేశారు. అదేవిధంగా మహిళల పట్ల మన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చాలా సపోర్ట్‌గా ఉన్నారని, ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే, వాటిని పరిష్కరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో చైర్పర్సన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, డి సిఓ గురవప్ప, తిరుపాల్ రెడ్డి, సుభాషిని, సి ఓ నర్మద, మహేష్, టీఆర్ఎస్ అధ్యక్షులు, ఆర్పీలు పాల్గొన్నారు.

# మెప్మా అర్బన్ మార్కెట్‌ను ప్రోత్సహిద్దాం

### - మహిళల ఆర్థిక ప్రగతికి మెప్మా అర్బన్ బజార్లు దోహదపడతాయి - మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యం : చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి




**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** మున్సిపల్ ఆఫీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ ను మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి సందర్శించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్ లో చీరలు, పంజాబీ డ్రెస్సులు, పచ్చళ్లు, తినుబండారాలు, జ్యూట్ బ్యాగులు, ఫ్లవర్ వాజ్‌లు, పేపర్ ప్లేట్లు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ తదితర స్టాల్స్ ను తిలకించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ద్వారా స్వయం సంఘాల మహిళలు ఉపాధి కోసం బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలతో వారు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులతో మెప్మా మార్కెట్‌ను ఏర్పాటు చేశారని, ఈ ఉత్పత్తులను ప్రజలకు తక్కువ ధరలకే విక్రయిస్తూ కొద్దిపాటి లాభాలు పొంది స్వయం ఉపాధి దిశగా సాగుతున్నా రన్నారు.

బుచ్చిరెడ్డి పాళెం పట్టణ వాసులు అర్బన్ మార్కెట్ను సందర్శించి ఇక్కడి నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక ప్రగతికి మెప్మా అర్బన్ మార్కెట్లు దోహద పడతాయన్నారు. మెప్మాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు చేతి వృత్తులలో తయారు చేసిన ఉత్పత్తులను అర్బన్ మార్కెట్ల ద్వారా విక్రయిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్‌తో పాటు వైస్ చైర్మన్లు ఎరుటపల్లి వెంకట శివకుమార్ రెడ్డి, పటాన్ నస్రిన్, పొదుపు సీఓ నర్మద, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.



# రామలింగేశ్వరుడికి అర్ధనారీశ్వరుడు అలంకరణ

**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** కైవల్య నది ఒడ్డు వెలసివున్న ఉ న్న శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం 5వ సోమవారం సందర్భంగా దేవస్థానంలో స్వామివారికి సుగంధ ద్రవ్యాలతో పాలు, పన్నీరు, పంచామృతంతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. సుగంధ పరిమళ చెందే పుష్పాలతో గంధం, కుంకుమతో అర్ధనారీశ్వరుడు అలంకరణ నిర్వహించారు. కార్తిక సోమవారం సందర్భంగా మహిళలు దీపాలు దేవస్థానం ప్రాంగణంలో వెలిగించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించి అదేవిధంగా దేవస్థానంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎఫ్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699

# జోనల్ ఏరియా కోఆర్డినేటర్ దీపక్ రెడ్డిని కలిసిన గాలి మురళి నాయుడు





**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, తిరుపతి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు దీపక్ రెడ్డిని కలిసి తాము 21 సంవత్సరాలుగా పార్టీ అధ్యక్షులుగా వైస్ ఎంపీపీగా మరియు తమ కుటుంబం నుంచి జెడ్పిటిసిగా అనసూయమ్మ మరియు మా గ్రామానికి చెందిన ఎంపీపీ కోవిపోలమ్మ, దివంగత నేత మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి హయాంలో నాలుగు దఫాలుగా మండలంలోని తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీలను మండలానికి అందించిన ఘనత తమ కుటుంబానికి ఉందని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో తప్ప మిగిలిన అన్ని ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ డంకా మోగించిందని దీపక్ రెడ్డికి వివరించారు. అనంతరం బయోడేటాను ఇవ్వమని కోరగా దీపక్ రెడ్డికి బయోడేటాను అందించి, శాలువాతో సత్కరించగా మీకు తగిన న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి చెన్న రాఘవులు యాదవ్ తదితర నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ




**కాకినాడ, (రాజధాని వార్తలు):** పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథ్ ఆదేశాల మేరకు కొత్తపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వాకతిప్ప గ్రామంలో ఈ సంతకాల సేకరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధనీడి సుజాత పాల్గొని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేసే వరకు గ్రామస్థాయి నుండి పోరాటం చేసే విధంగా మహిళలను చైతన్యవంతులను చేస్తామని తెలిపారు. సామాన్యుడికి అందుబాటులో ఉండే మెడికల్ విద్యను ప్రైవేటు పరువు చేయడం తగదని ప్రభుత్వానికి హితవు పలికారు. గత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నల్ల కుళ్ళిపోయిన మెడికల్ కాలేజీలను ఏ స్వార్థంతో ప్రైవేట్ పరం చేస్తున్నారు అనే విషయం ప్రజలకు తెలియాలని సుజాత ఈ సంతకాల సేకరణలో భాగముగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జ్యోతుల వాణి, మరియు ఆలపు సుధారాణి, రాసంశెట్టి భవాని, వడ్డీ నాగమణి, అనిశెట్టి సుభాషిని, నరకుర్తి వెంకటలక్ష్మి,పల్లా బేబీ రాణి, జిగటాల లక్ష్మీకాంతం బత్తిన రాణి మండల పార్టీ అధ్యక్షులు అనాల సుదర్శన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు రావు చిన్నారావు, గోపి హరిబాబు మేక నాని సాకా చిన్నబ్బాయి బోడపాటి రాజేష్ కాళ్ల గోవిందు పులప కూర లావణ్య ఎద్దు అప్పలరాజు సికోలు సత్తిబాబు పల్లా రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలి

## - 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి ప్రవేశపెట్టిన పేదల గృహాలను పూర్తి చేసి వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని 14వ వార్డు కౌన్సిలర్, నియోజక వర్గ వైఎస్ఆర్సిపి పార్టీ ఆర్టిఐ విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ మరియు వెంకటగిరి నియో జకవర్గ వై.యస్.ఆర్.సి.పి. పార్టీ ఆర్.టి.ఐ. విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య అను నేను, వెంకటగిరి నియోజక వర్గ వై.యస్.ఆర్.సి.పి.పార్టీ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, సోమవారం సోమవారంఅనగా 14-11-2025న వెంకటగిరి టిట్కో ఇల్లు పరిశీలించడం జరిగినది. 2023లో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో1152 ఇల్లులు పూర్తి చేసి, సదరు ఇళ్లకు రాంకుమార్ రెడ్డి తన సొంత నిధులలో కరెంట్ మీటర్లకు డిపాజిట్ చేసి లబ్దిదార్లకు అందిచడం జరిగినది. ఇంటి నిర్మాణం పూర్తి అయిన్నప్పటికీ ఇంకా ఇంటిలోపల పనిపూర్తికాని ఇల్లులు 576 ఉన్నాయి. త్వరిత గతిన పూర్తిచేసి లబ్దిదార్లకు ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. అలాగే ఏ-20, ఏ-8, ఏ-04, ఏ-02, ఏ-30, ఏ-29, ఏ-28, ఏ-27, ఏ-18 లో స్లాబ్ మాత్రమే వేసిన ఇల్లులు 864, బేస్తులు మాత్రమే వేసినవి 384, ఈ రెండు రకాల ఇంటి నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేసి లబ్దిదార్లకు అందిచవలసినదిగా కోరుతున్నాను. మౌలిక సదుపాలయ కల్పనా కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 10కోట్ల 43 లక్షలు మంజూరు చేసారు. అయితే కేవలం ఒక్క లైన్ మాత్రమే సిమెంట్ రోడ్డు, మరియు సైడ్ కాలువ నిర్మించారు. టిడ్కో ఇల్లు పరిసరాలలో అసంపూర్తిగా నిర్మించిన ఇళ్ల దగ్గర పిచ్చిమొక్కలు మొలచి, పెద్ద పొదలు లాగా ఏర్పడి విష సర్పాలకు ఆవాసంగా మారాయి. వెంటనే టిడ్కో ఇల్లు పరిసరాలలో పిచ్చిమొక్కలు తొలగించవలసినదిగా కోరుతున్నాను. పై అంశాలను తమరు పరిశీలించి వెంటనే పనులు జరుగు విధముగా ఆదేశాలు ఇవ్వవలసినదిగా తమరిని మిక్కిలిగా కోరుతున్నాను.

# మధ్యాహ్న భోజనం వంట నిర్వాహకులకు గౌరవ వేతనం ఇవ్వాలి

## - వంట నిర్వాహకులు లీలమ్మ ఆవేదన



**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ పాఠశాలలో 25 ఏళ్లుగా మధ్యా హ్నం భోజనం నిర్వహిస్తున్న లీలమ్మ అనే మహిళ తన కష్టాలను తెలిపారు. తాను 2021 నుండి ఈ పథకంలో పనిచేస్తున్నానని, ఇప్పటికీ ప్రభుత్వాల నుంచి ఆదాయం, ఇన్సూరెన్స్, సంక్షేమ పథకాలు దక్కడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఒకే విద్యార్థికి కేంద్రం రూ.5.85 పైసలు మాత్రమే ఇస్తుందని, దీని వల్ల వంట నిర్వహ కులకు కష్టాలు తప్పడం లేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan